AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

**Cir.No.25/2021/SP/TS** **Date: 14-04-2021**

# కోవిడ్-19 రెండవ దశ అఖిల భారత అధ్యక్షుల సూచనలు

ఆత్మీయ సాయి సోదర సోదరీ మణులకు,

ప్రేమపూర్వక సాయిరాం!

కోవిడ్-19 మహమ్మారి రెండవ పర్యాయం అత్యంత ప్రమాదకరంగా దేశ వ్యాప్తంగా వ్యాపిస్తున్న విషయం మనందరికి తెలిసినదే. ఈ తరుణంలో మనందరం చాల అప్రమత్తంగా ఉండడం ఎంతైనా అవసరం. సేవాదళ్ సభ్యులు, భక్తుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ఏప్రిల్ 9 న జరిగిన రాష్ట్ర అధ్యక్షుల సమావేశంలో అఖిల భారత అధ్యక్షులు ఈ క్రింది సూచనలు చేయడం జరిగినది.

1. అన్ని మెడికల్ సేవలు, రక్తదాన శిబిరములు, మొబైల్ ఆసుపత్రి సేవలు వచ్చే 45 రోజులు అనగా మే నెలాఖరు వరకు చేపట్టరాదు.
2. ఆర్.వి.టి.సి శిక్షణా తరగతులు నిలిపివేయవలెను. వీలైనచోట ఆన్లైన్ ద్వారా శిక్షణ కొనసాగించవచ్చును.
3. ప్రస్తుత పరిస్థితులలో కోవిడ్ మహమ్మారి వ్యాప్తిపై తీసుకొనవలసిన జాగ్రత్తల గురించి పెద్ద ఎత్తున సంస్థలో, భక్తులలో, ప్రజలలో, ఆన్లైన్ మీటింగులలో, వాట్సాప్ గ్రూపులలో అవగాహన కలిగించడం మన ముఖ్య కర్తవ్యం. అదే విధంగా సంబంధిత పోస్టర్లను అన్ని బహిరంగ ప్రదేశాలు, జన సంచారం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో అతికించవలెను. ముఖ్యంగా **SMS** (అనగా **S**-శానిటైజర్ **M**-మాస్క్ **S**-సామాజిక దూరం) ను అందరూ

తప్పనిసరిగా పాటించే విధంగా అవగాహన కల్పించాలి. దీనిని సామాజిక మాధ్యమం ద్వారా వీలైనంత ఎక్కువ మందికి చేరేలాగున ప్రయత్నము చేయడము ఒక గొప్ప సేవగా భావించి ఇట్టి సేవలలో మనందరం పాల్గొందాము.

4. ఎక్కువ మంది భక్తులకు ఉపయోగపడే విధంగా ఆరోగ్యపరమైన ముందుజాగ్రత్తలు మరియు పరిశుభ్రతపై ఆన్లైన్ లో శిక్షణ / అవగాహన తరగతులు నిర్వహించవలెను.

సమస్త లోకాః సుఖినోభవంతు

ప్రేమతో,
సదా సాయి సేవలో,

పి.వెంకట్రావ్